పల్లవి: కరిగిపోయాను దేవా - నీ దివ్య సత్ప్రసాదములో
కలిసిపోయాను దేవా - నీ దివ్య కారుణ్యములో

మురిసిపోయింది నా ఆత్మ నీ రాకతో తనివితీరింది నా
మనసు నీ సన్నిధిలో యేసయ్యా యేసయ్యా నిన్ను నేను
ప్రేమించుచున్నానయ్యా

చరణం 1: నా మనసు పడిన వ్యధ నీకు తెలుసు కదా ప్రభు
నిను స్వీకరించే వరకు నా తపన గని నీవే మన్నించి
వేంచేసితివా స్వామి

నా పైన నీ ప్రేమ ఏమని వర్ణింతు నా ప్రియ యేసయ్యా
యేసయ్యా యేసయ్యా నిన్ను నేను ప్రేమించుచున్నానయ్యా

చరణం 2: నా మనసు స్వర్గమైంది కదా ప్రభు నిను
స్వీకరించిన క్షణమే నేను నీలా రూపొందుటకు ప్రభు నీవు
సత్ప్రసాద రూపివైతివి

నా పైన నీ ప్రేమ ఏమని వర్ణింతు నా ప్రియ యేసయ్యా
యేసయ్యా యేసయ్యా నిన్ను నేను ప్రేమించుచున్నానయ్యా